## XVII TALENT SHOW (15-11-1995)

Venue: VHS, Armoor

| | | |
|---|---|---|
| Chief Guest | : | **Sri GUNDU HANUMANTH RAO** *(Famous Cine Artist.)* |
| Presided by | : | **Sri SUBBA RAYA SHARMA** *(Famous Cine Artist)* |
| Guests of Honour | : | **Sri GOUTHAM RAJ** *(Famous Cine Artist)* |
| | : | **Dr. RAMADEVI PAPOLU,** *M.D. D.G.O* *(Director, Dr. Ramadevi centre for Fertility)* |



**Sri Subba Raya Sharma** (Famous Cine Artist) giving away prizes to teachers.



**Smt. P. Sujatha, President, IES, felicitating Dr. Ramadevi papolu,** M.D. D.G.O (Director: Dr. Ramadevi centre for Fertility), Guest of Honour.

### ఎ.పి. స్పోర్ట్స్ స్కూల్‌కు ఆర్మూర్ విద్యార్థి:

ఆర్మూర్, జనవరి 31 (ప్రభాతవార్త): క్రీడల నైపుణ్యంలో ప్రదర్శించిన ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ నాలుగవ తరగతి విద్యార్థి ఆర్. కిషోర్ కుమార్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ స్కూల్ సికింద్రా బాద్‌కు ఎంపికయ్యారు.

జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్ గ్రామానికి చెందిన స్వామి కుమారుడు కిషోర్ కుమార్‌ను ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ పి.ఇ.టి. విద్యాసాగర్ రెడ్డి క్రీడలలో శిక్షణ ఇచ్చారు. కిశోర్ కుమార్ రాష్ట్రస్థాయిలో జిల్లానుండి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన ఏకైక విద్యార్థి కావడం విశేషం. విద్యార్థుల అభిరుచులను దృష్టిలో పెట్టుకొని క్రీడలలో శిక్షణ ఇవ్వడం వల్ల తమ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదుగుతున్నట్లు పి.ఇ.టి తెలిపారు. మొదట తమ పాఠశాలలో పోటీ నిర్వహించిన అనంతరం మండల స్థాయిలో ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు.

అందులో ఎంపికైన ఎనిమిది మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎంపిక అయ్యారని, అందులో తమ పాఠశాలకు చెందిన రమేశ్ బాబు, అశ్వక్, సిద్ధి, కిషోర్ కుమార్ ఉన్నారని ఆయన తెలిపారు. కాగా రాష్ట్రస్థాయిలో జిల్లా నుండి కిషోర్ కుమార్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ స్కూల్ సికింద్రాబాద్‌కు ఎంపిక కావడం సంతోష దాయకమని పి.ఇ.టి అన్నారు.

**వార్త**

**తేదీ : 1-2-1996**

1/96

### ఆర్మూర్ విద్యార్థులకు బంగారు పతకాలు:

ఆర్మూర్, జనవరి 15 (ప్రభాతవార్త): ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ కు చెందిన మురుగన్, గీత, పుష్ప కరాటేలో తమ ప్రతిభను చూయించి బంగారు పతకాలు సాధించారని కరాటే మాస్టర్ డి. భోజన్న ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డిలో ఈనెల 11, 12వ తేదీలలో జరిగిన ఒకినోవా కరాటే పోటీలలో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థులకు మాజీ మంత్రి షబీర్‌అలీ బహుమతులు ప్రదానం చేసా రని ఆయన చెప్పారు.

**వార్త**

**తేదీ: 16-01-1996**

2/96



అబ్బ! నా వేలు ఎంత తియ్యగా ఉందో !?

**చెలి**

ఆశయ సాధనలో నిరంతరం కృషిచేసి సఫలం చెందిన వారిలో శ్రీమతి అమృత లత ఒకరు. విద్యారంగంలో నిజామాబాద్ జిల్లా కే ఖ్యాతి తెచ్చిన ఈమె పత్రికా రంగంలో తన వంతు కృషి చేస్తోంది. స్నేహితుల సహకారంతో ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోని నిజామాబాద్, ఆర్మూర్ లలో ఈమె స్థాపించిన విద్యా సంస్థలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. ఈ



విద్యాలయాలు భావి భారత పౌరులను తీర్చి దిద్దుతున్నాయి. విద్యా దానం మహాదానం అనే దృక్పథంలో నడుస్తున్న ఈ విద్యాసంస్థలలో ఒకటైన నిజామాబాద్ విజయ్‌పబ్లిక్ స్కూల్ నుండి ఒక విద్యార్థి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి జిల్లాకు పేరు తెచ్చాడు. ఆమె విజ్ఞానమే పెట్టుబడిగా అమృతలత కృషిచేశారు. ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన 20మంది మహిళలు ఆర్మూర్ లో మొట్టమొదట 1980లో విజయ్ పబ్లిక్ స్కూల్ ప్రారంభించారు. ఎల్.కే.జీ నుండి మూడవ తరగతి వరకు ప్రారంభించిన ఈ స్కూలు కాలక్రమేణా 10వ తరగతి వరకు పొడగించడం జరిగింది. 1981 లో పబ్లిక్ స్కూల్ రెండవ శాఖను నిజామా బాద్‌లో ప్రారంభించారు.

శ్రీమతి అమృతలత రచయిత్రిగా ఒక నవల, 25 కథలు రాశారు. ఆమె రచించిన

### ఆశయ సాధనలో..... సఫలీకృతమైన అమృతలత:

'సృష్టిలో తీయనిది' ఆంధ్రజ్యోతిలో ధారావాహికంగా ప్రచురితమైంది. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న స్నేహితుల నుండి విరాళాలు వసూలు చేసి, ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటు చేసినట్లు సొసైటీ సెక్రటరీ అమృతలత తెలిపారు. పత్రికా రంగం పైనే ఎక్కువ మక్కువ ఉన్నప్పటికీ పరిస్థితుల ప్రభావం తనను మొదట విద్యారంగ సంస్థలు స్థాపించడానికి దోహద పడ్డాయని ఆమె తెలిపారు. మొదట్లో ప్రభుత్వ టీచర్‌గా పనిచేసిన తనకు ప్రభుత్వ పాఠశాలలో వసతుల కొరత మూలంగా విద్యార్థుల విద్యా వికాసం దెబ్బతినడం బాధగా ఉండేదని చెప్పారు. పరిమితికి మించిన విద్యార్థుల సంఖ్య మూలంగా, విద్యార్థులకి తరగతుల గదిలో బ్లాక్ బోర్డుసైతం కనిపించేది కాదని చెప్పారు. దానితో విద్యార్థుల చైతన్య స్ఫూర్తి కోసం ప్రయివేట్ పాఠశాల స్థాపించాలనే ఆలోచన కలిగినట్లు ఆమె తెలిపారు. అమృతలత సార ధ్యంలో నడుస్తున్న విద్యా సంస్థలలో 300 మంది ఉపాధి పొందుతున్నారు.

ఈ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యా సంస్థలు ఇంగ్లీష్ మీడియంలో ప్రారంభించడం గమనార్హం. భవిష్యత్ వర్తమాన పరిస్థితుల దృష్ట్యా, నేటి విద్యార్థులకు ఇంగ్లీష్ పరిజ్ఞానం అవసరమని శ్రీమతి అమృతలత అభిప్రాయం. సామాజిక స్పృహ కలిగిన రచనలు ఏవైనా ప్రోత్సహించదగినవే అని ఆమె అభిప్రాయ పడ్డారు.

**వార్త**

**తేదీ 11-5-1996.**

3/96